TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 172 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, మే 23, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం



- ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం
- కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించాం
- 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టాం
- పిన్నెల్లి అరెస్ట్‌కు పోలీసుల గాలింపు
- ఏడేళ్ల జైలు కాయం అన్న సిఇవో ముఖేశ్ కుమార్ మీనా

2

# విపక్షాలకు అధికారమిస్తే జన్‌ధన్ ఖాతాలు కట్

- మీ నగదును బదిలీ చేసేసుకుంటారు
- విపక్ష కూటమి క్యాన్సర్ కన్నా డేంజర్
- యూపి ప్రచారంలో ప్రధాని మోడీ హెచ్చరిక




**లక్నో,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే జనధన్ బ్యాంక్ ఖాతాలు మూసి వేసి అందులోని నగదు లాగేసుకొంటాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ప్రభుత్వ హయాంలో పేదవారి కోసం దాదాపు 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించానని తెలిపారు. బుధవారం ఉత్తరప్రదేశ్ లోని శ్రావస్థిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆ ఖాతాలన్నీ ప్రతిపక్షాలు మూసి వేస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశాయి. ప్రధానిగా తాను దేశంలో ప్రతీ గ్రామానికి విద్యుత్ సరఫరా తీసుకు వచ్చానన్నారు.

2

## కేజ్రీవాల్‌ను చంపుతానంటూ బెదిరింపులు

- వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను చంపుతానని బెదిరిస్తూ గ్రాఫిటీ వేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ టీవీ పుటేజీ ద్వారా నిందితుడిని గుర్తించి బుధవారం అరెస్టు చేశారు. అతడిని బరేలీకి చెందిన అంకిత్ గోయల్‌గా గుర్తించారు. ఢిల్లీ పోలీసుల మెట్రో యూనిట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, ప్రస్తుతం ఈ విషయంపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు. పరిణామంపై ఆప్ స్పందించింది. ఈ ఘటన వెనుక బీజేపీ హస్తం ఉందని ఆరోపించింది.ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం ఏడు నియోజకవర్గాల్లో ఓటమి పాలవుతుందన్న భయంతోనే ఈ చర్యలను పాల్పడుతున్నారని తెలిపింది.

## సినిమాను తలపిస్తున్న పిన్నెల్లి ఛేజింగ్

- అరెస్ట్‌ను తప్పించుకునేందుకు పారిపోయే యత్నం
- సంగారెడ్డి వద్ద కారును, సెల్‌ఫోన్లను వదిలి పరారు
- బీదర్ వైపు వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు


2

## ఆరోగ్యశ్రీ కింద రూ.203 కోట్లు విడుదల

- నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇక చెల్లింపులు
- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వెల్లడి

**అమరావతి,మే22(పీపుల్స్ మోటివేషన్):**

నెట్‌వర్క్ ఆసుపత్రులకు నిధులు విడుదల చేసినట్లు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వెల్లడించింది. ప్రస్తుతం రూ.203 కోట్లు విడుదల చేశామని, పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని తెలిపింది. ఆరోగ్యశ్రీ సేవలకు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించామని ట్రస్ట్ వెల్లడించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య మంగళవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో బుధవారం నుంచి తమ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన ఆసుపత్రుల్లో రోగులకు చికిత్స అందించడాన్ని నిలిపివేయనున్నట్లు ఆశా స్పష్టం చేసింది. గత ఆగస్టు నుంచి బకాయిపడిన రూ.1,500 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించకుంటే ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ఆశా ప్రకటించిన నేపథ్యంలో అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ లక్ష్మీశా మంగళవారం రాత్రి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల కోసం చర్యలు తీసుకుంటుందని సీఈఓ చెప్పారు. గతంలోనూ ఇలాగే చెప్పినప్పటికీ బిల్లుల చెల్లింపులు జరగలేదని ప్రతినిధులు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులకు నిర్దిష్టమైన చర్యలు కనిపించనందున బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల ఆరోగ్య బీమా కింద కొత్త కేసులను తీసుకునేది లేదని ఆశా యాక్టింగ్ ప్రెసిడెంట్ వై.రమేష్, ప్రధాన కార్యదర్శి సి.అవినాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో దిగొచ్చిన ప్రభుత్వం తాత్కాలికంగా రూ.203 కోట్లు విడుదల చేసింది.




## బోల్తాపడ్డ మద్యం బాటిళ్ల లారీ

**బాటిళ్లు తీసుకెళ్లే ప్రయత్నాలకు పోలీసుల బ్రేక్**

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

మద్యం బాటిళ్లతో వెళుతోన్న లారీ హైదరాబాద్ బోయిన్ పల్లి వద్ద బోల్తా పడింది. మద్యం బాటిళ్లు చెల్లాచెదురుగా అక్కడ పడిపోయాయి. వాటిని చూసిన కొందరు తీసుకెళ్లేందుకు గుమికూడారు. లారీ బోల్తా పడిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోవడంతో వారి ప్రయత్నం ఫలించలేదు. లారీ డ్రైవర్, క్లీనర్, వైన్ షాప్ సిబ్బంది కూడా వచ్చారు. మరో వ్యాన్‌లో లిక్కర్ బాటిళ్లను తరలించారు. పోలీసులు బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో బాటిళ్లు తీసుకెళ్లడం వీలు పడలేదు. లేదంటే ఆ మందు బాటిళ్లు మొత్తం మాయం చేసేవారు. ఆ లారీ బోల్తాకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో తెగ చక్కర్లు కొడుతున్నాయి.



## బంగాళాఖాతంలో అల్పపీడనం

- సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

**విశాఖపట్టణం,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ఉపరితల ఆవర్తనం బలపడి అల్పపీడనంగా మారిందని, నైరుతి, పశ్చిమ బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉందని విశాఖపట్టణం వాతావరణ శాఖ అధికారి తెలిపారు. మరో రెండు రోజుల్లో ఇది మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని వివరించారు. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళొద్దని సూచించారు. వాయుగుండం ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై అంతగా ప్రభావం ఉండదని పేర్కొన్నారు. ఒకటి రెండు చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అమ్మ కమిటీలకు ప్రభుత్వ పాఠశాలల బాధ్యత

**నిర్వహణపై వారికే అజమాయిషీ**

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేయాలని అందులో ఇందు కోసం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం వంటి పనులు చూసుకుంటాయి. పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు పాఠశాలల యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటివి అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పారిశుద్ధ్య పనులను అమ్మ ఆదర్శ కమిటీలే తీసుకుంటాయి. బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం, చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం, ఇప్పటికే ఉన్న, పనిచేయని టాయిలెట్ల పునరుద్ధరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుద్దీకరణ, స్కూలు ఆవరణలో పరిశుభ్రతగా ఉండేలా చూడడం, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, స్కూలు భవనం మొత్తం నిర్వహణ, విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించడం వంటి బాధ్యతలను కూడా ఈ కమిటీలకే అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు ప్రతి స్కూలు స్థాయిలో మహిళ స్వయం సహాయక బృందాల నుంచి ఎంపిక చేస్తారు. గ్రామ సంస్థ లేదా ఏరియా స్థాయి సమాఖ్య ప్రెసిడెంట్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు స్కూలు హెడ్ మాస్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల వారికి ప్రభుత్వం కొంత మొత్తం చెల్లిస్తుంది. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండడంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్టు అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. ఇతర రాష్టాల్లోని సర్కారు బడుల్లో అమలు చేస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అవసరం అయితే కార్పొరేట్ సంస్థల నంచి సీఎస్?ఆర్? ఫండ్స్? కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాల మెరుగుపరిచేందుకు ఎన్నారైల సహకారం తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

# ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం

- ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం
- కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించాం
- 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టాం
- పిన్నెల్లి అరెస్ట్‌కు పోలీసుల గాలింపు
- ఏడేళ్ల జైలు కాయం అన్న సిఇవో ముఖేశ్ కుమార్ మీనా

**అమరావతి,మే22(పీపుల్స్ మోటివేషన్) :**



పోలింగ్ రోజున ఏపీలో మొత్తం 9 చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని.. మాచర్లలో 7 ఘటనలు చోటుచేసుకున్నట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించాం. ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రంగా ఉంది. దీంతో కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారు. 20న రెంటచింతల ఎస్ఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. మొదటి నిందితుడిగా పిన్నెల్లిని పేర్కొన్నారు. 10 సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు పెట్టారు. ఏడేళ్ల వరకూ శిక్షలు పడే అవకాశం ఉంది. ఆయనను అరెస్టు చేయడానికి పోలీసు బృందాలు వెళ్లాయి. మిగతా చోట్ల కూడా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నాం. ఎవర్నీ వదిలే ప్రసక్తి లేదు. ఈ ఘటన నమోదు అయిన సమయంలో ఈసీ ఆదేశాలతో బదిలీలు జరిగాయి. ఈవీఎం ధ్వంసం ఘటనలో మేమేమీ దాచిపెట్టలేదు. ఘటన జరిగిన మరుసటి రోజే ఆధారాలను పోలీసులకు అప్పగించాం అని సీఈవో స్పష్టం చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను సిగ్గుమాలిన చర్యగా ఈసీ పేర్కొంది. ఇలాంటి ఘటనలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో వైఫల్యంగా ఈసీ దీనిని గుర్తించిందని సీఈవో తెలిపారు. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పీఎస్ నంబర్ 202తో పాటు 7 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ధ్వంసం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. రాష్ట్ర ఎన్నికల అధికారికి నోటీసులు పంపింది. ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనపై వెంటనే వివరణ ఇవ్వాలని.. అలాగే ఈ ఘటనపై ఎమ్మెల్యే పిన్నెల్లి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే ఈ ఘటనపై సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక ఇవ్వాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈసీ చాలా తీవ్రంగా పరిగణిస్తూ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనాను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయకుండా కఠినంగా వ్యవహరించాలని ఈసీ ఆదేశించింది.

# సినిమాను తలపిస్తున్న పిన్నెల్లి ఛేజింగ్

- అరెస్ట్‌ను తప్పించుకునేందుకు పారిపోయే యత్నం
- సంగారెడ్డి వద్ద కారును, సెల్‌ఫోన్లను వదిలి పరారు
- బీదర్ వైపు వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు

**పల్నాడు,మే22(పీపుల్స్ మోటివేషన్):**

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎపిసోడ్‌లో సినిమాను మించిన ట్విస్ట్‌లు నడుస్తున్నాయి. పిన్నెల్లి కోసం చేజింగ్ నడుస్తోంది. ఈవీఎం ధ్వంసంకేసులో నిందితుడైన పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు ప్రయత్నిస్తుండగా.. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి పారిపోయే ప్రయత్నం చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలంగాణ సరిహద్దులు దాటి బీదర్ వైపు వెళ్లినట్లు పోలీస్ బృందాలకు సమాచారం అందింది. అంతకు ముందు సంగారెడ్డి పట్టణానికి సమీపంలోని కంది వద్ద తన కారు, డ్రైవర్, మొబైల్‌ను వదిలేసి పిన్నెల్లి వేరే వాహనంలో వెళ్లిపోయినట్లు ఏపీ పోలీస్ బృందాలు గుర్తించాయి. అక్కడి నుంచి మహారాష్ట్రలోని బీదర్ వైపు వెళ్తున్నారని ట్రాక్ చేశారు పోలీసులు. ఈ క్రమంలో అలర్ట్ అయిన ఏపీ పోలీస్ ఉన్నతాధికారులు.. బీదర్ వైపునకు ఏపీ, తెలంగాణ టీమ్స్ వెళ్లాలని కోరారు. దీంతో అటు ఏపీ, ఇటు తెలంగాణ పోలీసులు బృందాలుగా ఏర్పడి.. పిన్నెల్లిని పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పాల్వాయి గేట్ గ్రామంలో పోలింగ్ బూత్‌లో ఈవీఎం ద్వంసం చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎన్నికల సంఘం.. ఆయన్ను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైదరాబాద్ నుంచి తన కారులో పరార్ అయ్యారు. తొలుత సంగారెడ్డి సమీపంలో తన కారు దిగి మొబైల్ ఫోన్‌ను కూడా అక్కడే వదిలేసి రామకృష్ణారెడ్డి వెళ్లిపోయాడు. మొత్తంగా ఈ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో మరింత రసవత్తరంగా మారింది. పిన్నెల్లో పట్టుకునేందుకు పోలీసులు.. ఆ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి.. సినిమాను మించిన ఛేజింగ్ నడుస్తోంది. ఒకవేళ పిన్నెల్లి దొరికితే.. ఆయనపై తీవ్రమైన కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈవీఎం ధ్వంసం చేసిన సంఘటనపై రెండు సంవత్సరాలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ భయంతో పిన్నెల్లి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. పిన్నెల్లిపై అదనపు సెక్షన్లు కూడా పెట్టేందుకు కోర్టులో మెమో వేయాలని పోలీసులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు కూడా నమోదు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# విపక్షాలకు అధికారమిస్తే జన్‌ధన్ ఖాతాలు కట్

- మా నగదును బదిలీ చేసేసుకుంటారు
- విపక్ష కూటమి క్యాన్సర్ కన్నా డేంజర్
- యూపి ప్రచారంలో ప్రధాని మోడీ హెచ్చరిక



**లక్నో,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే జనధన్ బ్యాంక్ ఖాతాలు మూసి వేసి అందులోని నగదు లాగేసుకొంటాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ప్రభుత్వ హయాంలో పేదవారి కోసం దాదాపు 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించానని తెలిపారు. బుధవారం ఉత్తరప్రదేశ్ లోని శ్రావస్థిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆ ఖాతాలన్నీ ప్రతిపక్షాలు మూసి వేస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశాయి. ప్రధానిగా తాను దేశంలో ప్రతీ గ్రామానికి విద్యుత్ సరఫరా తీసుకు వచ్చానన్నారు. అదే ప్రతిపక్షం అధికారంలోకి వస్తే మాత్రం ఆ యా గ్రామాలన్నీ విద్యుత్ కోతల ద్వారా చీకటిలోకి నెట్టేస్తాయని విమర్శించారు. ఇక ప్రతీ ఇంటికి తాను కుళాయి ద్వారా నీళ్లు అందించానని గుర్తు చేశారు. అయితే ఇంటికి దూరంగా నీటి కుళాయిలు ఏర్పాటు చేయ గల నైపుణ్యంలో ప్రతిపక్షాలు పేరు సంపాదించాయని చెప్పారు. ఇక 4 కోట్ల మంది పేద ప్రజలకు కోసం నిర్మించిన ఇళ్లు.. ఎస్పీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ల ఓటు బ్యాంక్‌కు కట్టబెడతారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేసినా.. దానికి విరుద్ధంగా చేయడం ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల ప్రత్యేకత అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే.. ప్రస్తుతం జైల్లో ఉన్న తీవ్రవాదులందరని.. ప్రధానమంత్రి తన నివాసంలో బిర్యానీ తినేందుకు ఆహ్వానిస్తారన్నారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యంగ్య బాణాలు సంధించారు. వీరిద్దరు పాల్గొంటున్న బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చిన కొన్ని వీడియోలను తాను చూశానని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సభలకు హాజరయ్యేందుకు ఈ రెండు పార్టీలు ప్రజలకు నగదు పంచి పెడుతున్నాయని.. అందుకే వారంతా వస్తున్నారని మోదీ విమర్శించారు. ప్రజలకు నగదు ఇవ్వకుండా ర్యాలీలకు తీసుకు రావాలని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నేతలకు ప్రధాని మోదీ సూచించారు. అయితే వాళ్ల పరిస్థితి ఇలా ఉంటే.. వారు మీ కోసం ఏం పని చేస్తారంటూ ప్రజలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు. అలాగే విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకారి అని, అది వ్యాపిస్తే దేశాన్నే నాశనం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయన్నారు. ఇవి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులన్నారు.



మోదీ దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇళ్ళు ఇచ్చారని, ఇప్పుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించిన ఇళ్లను గుంజుకుని వాటిని తమ ఓటు బ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారని విమర్శించారు. మోడీ ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్ కనెక్షన్లను కట్ చేసి మళ్లీ చీకట్లోకి తీసుకువెళతాయన్నారు.

# స్త్రీనిధిలో పాతుకు పోయిన రిటైర్డ్ ఉద్యోగులు

- అవకతవకల నేపథ్యంలో విచారణకు మంత్రి ఆదేశం
- కోడ్ ముగిసిన తరవాత చర్యలకు రంగం సిద్ధం

**వరంగల్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించి స్త్రీనిధిలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎ.జి.యం స్థాయి విశ్రాంత నాబార్డ్ అధికారి అయిన జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో బి.విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఏర్రమల్ల.రమేష్ లాంటి అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయారని సమాచారం. రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్లకు ఏళ్లు కొనసాగుతుండటం ద్వారా సంస్థలో వున్న సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడటంతో పాటు వారి వేధింపుల వలన సుమారుగా 400 మంది ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవడం జరిగింది. ఇదే విషయమై పలుమార్లు పాత,కొత్త ప్రభుత్వానికి, మంత్రులకు, ముఖ్యమంత్రి ప్రజావాణిలో వరుసగా పిర్యాధులు వెళ్లిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అంతే కాకుండా తమ హక్కుల గురించి ప్రశ్నించిన యస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారిపై అక్రమ బదిలీలు, ప్రమోషన్ల నిరాకరణ, వారి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, జీపీఎస్ ట్రాకింగ్ చేయడం, తప్పుడు ఫిర్యాదులు స్వీకరించి నిరాధార ఆరోపణలతో తప్పుడు వార్తలు వ్రాయించడం లాంటివి చేయడంతో వేధింపులు భరించలేక 6 గురు బాధిత ఉద్యోగులు జాతీయ రాష్ట్ర యస్సీ, ఎస్టీ, బిసి, మానవ హక్కుల కమిషన్ ,లేబర్ కమిషన్లను అశ్రయించడం జరగింది. అంతే కాకుండా స్త్రీ నిధి బోర్డుకు అప్పీల్ చేసుకోగా బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ స్త్రీనిధి కి చాలా సంవత్సరాల నుండి సేవా చేస్తున్నారు కాబట్టి తొలగించడం కాకుండా మైనర్ పెనాలిటిని విధించి విధుల్లోకి తీసుకోవాలనే తీర్మానం చేయాలని చెప్పగా స్త్రీ నిధి యం.డి విద్యాసాగర్ రెడ్డి అట్టి ప్రతిపాదనను ఒప్పుకోకుండ ప్రిన్సిపల్ సెక్రటరీ మీటింగ్ కు రాలేదనే సాకుతో ఆ నిర్ణయాన్ని అమలుచేయలేదు. తదుపరి సమావేశంలో 15 మంది డైరెక్టర్లు సానుకులంగా స్పందించినా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఒప్పుకోలేదని అప్పీల్ రిజెక్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా యస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నా విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి సంస్థ ఉద్యోగులు, ఎస్సీ ఎస్టీ, బిసి కుల సంఘాల బాధ్యులు తీసుకువెళ్ళారు. ఈ క్రమములో ప్రభుత్వం అన్ని శాఖలలో, బోర్డులు, కార్పొరేషన్లలో పాతుకు పోయిన విశ్రాంత అధికారుల వివరాలు సేకరించి తొలగించేందుకు రంగం సిద్ధం చేసిందని తెలిసింది, మంత్రిగారు స్పందిస్తూ స్త్రీ నిధిలోని రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు అనేది కూడా ప్రభుత్వం దృష్టిలో వుంది కానీ ఎలక్షన్ కోడ్ కారణంగా నిర్ణయం తీసుకోలేకపోతున్నాము, కోడ్ ముగిసిన వెంటనే చర్యలు వుంటాయని తెలియజేశారు. స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి తొలగింపు అనివార్యం కావడంతో, కేవలం మేనేజింగ్ డైరెక్టర్గా తొలగించడమే కాకుండా ఆయన పీరియడ్లో జరిగిన స్త్రినిధి లావాదేవీలను, నిధుల మళ్లింపు, ఐబీ ఫండ్, నైబర్ హుడ్ సెంటర్లు, వి.ఎల్.ఇ కమిషన్, పాలకుర్తి టైలరింగ్, శిక్షణ కార్యక్రమాలలో జరిగిన ఖర్చులు, జనరల్ బాడీ సమావేశం ఖర్చులు, కొనుగోలు లాంటి వాటిపై విజిలెన్స్ విచారణ జరపించి చర్యలు తీసుకోవాలని గిరిజన, ప్రజా సంఘాల కోరుతున్నారు.

# ప్రమాదంలో వ్యక్తి మృతి

- కారుకుడి ఇంటిముందు కుటుంబం ధర్నా

**యాదగిరిగుట్ట,మే22(పీపుల్స్ మోటివేషన్) :**

కుటుంబ సభ్యుడి మృతికి కారణమైన బాధితుడి ఇంటి ముందు మృతుడి కుటుంబ సభ్యులు మృతదేహంతో అదోళనకు దిగారు. తన ఇంటిదిక్కును కోల్పోయామని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు 500 మందికి పైగా గ్రామస్తులు, బంధువులతో ధర్నా చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా సాదువెల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్(32) యాదగిరిగుట్టకు తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. సైదాపురం గ్రామ శివారుకు చేరుకోగానే ఎదురుగా పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన భరత్ బైక్‌పై వచ్చి వేగంగా ఢీ కొట్టాడు. దీంతో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడటంతో హైదారాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని తమకు నష్ట పరిహారం ఇవ్వాలంటూ మృతుడి భార్య మహేశ్వరి , తండ్రి రాములు బుధవారం భరత్ ఇంటి ముందు మృతదేహంతో ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకుని బాధిత కుటుంబంతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మే । 23 । 2024


# పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చండి

- ఏపీ రైతు సంఘం నాయకులు

**నందికొట్కూరు, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాలజిల్లా నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని స్థానిక నందికొట్కూరు పట్టణంలో సిపిఐ అనుబంధ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు మున్సిపల్ పట్టణానికి ముచ్చుమరి నుండి నందికొట్కూరు మీదుగా ఓర్వకల్లుకు,పరిశ్రమలకు పైపులైన్ ద్వారా శ్రీశైలం కృష్ణ బ్యాక్ వాటర్ పైపుల ద్వారా తీసుకువెళ్ళడం జరుగుతుందనీ,పైపుల ద్వారా నందికొట్కూరు పట్టణానికి మంచినీటిని అందించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు,వడ్డే సుధాకర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నా నిర్వహించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ సుధాకర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు దాటిన పట్టణానికి మంచినీటి సమస్య పరిష్కారం కావడం లేదనీ,గ్రామపంచాయతీ ఉన్నప్పటికీ సమ్మర్ స్టోరేలే ఉన్నాయని,నేడు నందికొట్కూరు మున్సిపాలిటీ జనాభా దాదాపు 70 వేలకు చేరిందని,జనాభాకు తగ్గట్టుగా ట్యాంకుల నిర్మాణం చేపట్టారే తప్ప నీటిని తరలించడంలో జాప్యం జరుగుతుందని, మల్యాల దగ్గర సమ్మర్ స్టోరేజ్ ఉన్న ఆ నీరు ఏ మాత్రం పట్టణానికి సరిపోడంలేదని,గత రెండు సంవత్సరముల క్రిందట అలగనూరు రిజర్వాయర్ నుండి దాదాపు100 కోట్లకు పైగా ప్రభుత్వం నిధులు కేటాయించిందని పనులు కూడా మొదలు పెట్టారని అయితే సమ్మర్ స్టోరేజ్ కి స్థలం ఇంతవరకు కేటాయించలేదని,ప్రస్తుతం అలగనూరు రిజర్వాయర్ లో నాలుగు సంవత్సరాలుగా కట్ట తెగి నిర్మాణం చేపట్టకపోవడంతో సమ్మర్ స్టోరేజ్ లో నీరు నిలువలేని కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ముచ్చుమర్రి నుండి కృష్ణ బ్యాంకు వాటర్ ను నందికొట్కూరు టౌన్ మీదుగా ఓర్వకల్లు పరిశ్రమల కొరకు తరలించడం జరుగుతుందని,ప్రస్తుత కాలంలో త్రాగడానికి నీరు లేక ప్రజలు అల్లాడుతున్న కారణంగా అలగనూరు రిజర్వాయర్ కు ఇచ్చిన నిధులను మళ్లించి ఓర్వకల్ పైపులైన్ ద్వారా ఒక లింకును ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి జగనన్న కాలనీ ఆనుకొని 12 ఎకరాల మిగిలిపోయిన భూమి ఉన్నదని,ఆభూమిలో సమ్మరి స్టోరేజ్ నిర్మాణం చేపట్టి ఆ నిధులను ఇక్కడికి మళ్ళించాలని ప్రజలు కోరుతున్నారని దీనికి మున్సిపల్ కమిషనర్, చైర్మన్,వైస్ చైర్మన్లు,వార్డు కౌన్సిలర్లు జోక్యం చేసుకొని కలెక్టర్ ద్వారా నీటి పర్మిషన్ కోరాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ జనాభానే కాకుండా పట్టణాన్ని ఆనుకొని జగనన్న కాలనీ కూడా ఏర్పాటయిందని వీటంతటికి నీటి అవసరం చాలా ఉందని ఇప్పటికే అధికారులు నీరు లేక బోర్ల ద్వారా ట్యాంకర్ల ద్వారా నీటిని ప్రజలకు అందిస్తున్నా పట్టణ ప్రజలకు ఏమాత్రం సరిపోక పోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తుల ద్వారా ట్యాంకర్ల ద్వారా ఫిల్టర్ నీరు కొనుగోలు చేసి ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మంచినీటి కొరతను అధిగమించడానికి జిల్లా కలెక్టర్ ద్వారా ఓర్వకల్ పైపులైను నుండి పర్మిషన్ తీసుకుని పట్టణ దాహార్తిని తీర్చాలని,లేకపోతే ముచ్చుమరి కాల్వ పైపులైన్లను అడ్డుకుంటామని హెచ్చరించారు,ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాములు, ఉపేంద్ర,భాస్కర్ గౌడ్, రామకృష్ణ,చాంద్ బాషా, మహేష్,రైతు మహిళా సంఘం నాయకురాల్లు మల్లేశ్వరమ్మ,గోవిందమ్మ, పద్మావతి,మల్లమ్మ,ఫాతిమా,శ్యామలభానువి, సోఫియాబి,సుజాతలు పాల్గొన్నారు.




## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**నంద్యాల, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం, హరిజనవాడ, ఐదవ వార్డులోని శానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులను కాలనీలను ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించాడు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నేరుగా ఆయన పరిశీలించి అధికారులకు తగిన సూచనలు సలహాలు ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు, మున్సిపాలిటీ సిబ్బంది సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## చేతిరాత నైపుణ్యాలపై వేసవి శిక్షణ శిబిరం



**బండి ఆత్మకూర్, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

చేతిరాతనైపుణ్యాలపై విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏ. కోడూరు అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కుమార్ బాబు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ కోడూరు గ్రామంలోని స్పెషల్ పాఠశాలలో విద్యార్థుల కోసం హైదరాబాద్ నుంచి కాలిగ్రఫీ నిపుణురాలు గ్రేసెమ్మ వచ్చి ఈనెల 23 24 25 26 తేదీలలో నాలుగు రోజులపాటు ఆమె అక్కడే ఉండి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. నాలుగో తరగతి పై నుండే విద్యార్థులు నుంచి గృహిణిల వరకు ఈ శిక్షణలో పాల్గొనవచ్చు అని ప్రతిరోజు ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణ శిబిరం అందుబాటులో ఉంటుందని చేతి వ్రాత బాగుంటేనే పరీక్షల్లో విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించవచ్చు అనే ఉద్దేశంతో విద్యార్థులకు మహిళలకు ఈ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు కుమార్ బాబు తెలిపారు.

## మాచర్ల ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి: రమేశ్

**అమరావతి,మే22(పీపుల్స్ మోటివేషన్):**

మాచర్ల ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘానికి 'ఎలక్షన్ వాచ్' కన్వీనర్ నిమ్మగడ్డ రమేశ్ ఫిర్యాదు చేశారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంలను ధ్వంసం చేసిన వీడియో దృశ్యాలను ఈసీకి అందించారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి పనులు ఇతరులెవరూ చేసేందుకు సాహసించని రీతిలో చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల రోజు పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం, వీవీప్యాట్‌లను మాచర్ల ఎమ్మెల్యే నేలకేసి కొట్టి అరాచకం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ దురాగతానికి సంబంధించి సీసీ కెమెరాలో రికార్డయిన వీడియో మంగళవారం వెలుగులోకి వచ్చింది.

## సంఘసంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ సేవలు చిరస్మనీయం: సామాజిక కార్యకర్త పి. మహ్మద్ రఫీ



**డోన్, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలో బుధవారం సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం రామ్మోహన్ రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన నివాళులర్పించారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారత దేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమాలకు పునాది వేసింది రాజా రామ్మోహన్ రాయ్ అని సాంఘిక దురాచారాన్ని రూపుమాపి వితంతు పునర్వివాహానికి మద్దతు పలికి పలికాడని అలాగే స్త్రీలకు విద్యను కల్పించడం కోసం బ్రహ్మ సమాజాన్ని స్థాపించి ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి దేశంలో ఆంగ్ల విద్యా విధానానికి ఆయన ఎంతో కృషి చేసి బహుభారత్వం మూఢనమ్మకాలపై ఎనలేని పోరాటం చేసి ప్రజలను చైతన్యపరిచాడని ఆయన అన్నాడు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని భారతదేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.

## ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన ఎల్ కె ఆర్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: ఎన్ ఎస్ ఎఫ్



**నంద్యాల, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలను విస్మరించిన ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి . చిన్నా, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ ఎల్ కె ఆర్ గ్లోబల్ హైస్కూల్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలకు కావలసిన క్రీడా మైదానం లేకున్నా ఉందని అసత్య ప్రచారం చేసుకుంటూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ నిట్ట నిలువునా దోపిడీ చేస్తున్నారని పాఠశాలకు సంబంధించిన అనేక విషయాలు విద్యాశాఖ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఉన్నతాధికారుల స్పందించి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని లేనిపక్షంలో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిరంజన్, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టండి

- నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు



**నంద్యాల, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం ఆయనకమిటీ చాంబర్ లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ చైర్మన్ లతో ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా త్రవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని సబ్ డివిజనల్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు , మండల తాసిల్దారులు, పోలీస్ అధికారులచే ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇసుక అక్రమ తవ్వకాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని కఠిన చర్యలు తీసుకొని పర్మిషన్ లేని ఇసుక అక్రమ ట్రాక్టర్లను సీజ్ చేసేందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఉప రవాణా అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళల్లో పట్టణంలో కుందూ నదిలో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు మరియు భూగర్భ శాస్త్ర అధికారి రామచంద్రయ్య, ఉప రవాణా శాఖ అధికారి శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు జయరాం, ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లాపోగ్రామ్ అధికారి

- హాస్పటల్లో డెలివరీ సంఖ్య పెంచాలి
- ఆసుపత్రి సిబ్బందికి సూచనలు ఇచ్చిన డాక్టర్ రామచంద్ర రావు



**పెబ్బేరు, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణకేంద్రంలోని బుధవారంప్రాథమిక ఆరోగ్యము తనిఖీ చేసిన జిల్లా పోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు, ఆస్పత్రిలోనూ హాజరు పట్టిక పరిశీలించి స్టాఫ్ అందరూ హాజరుకావాలని సూచించారు, అలాగే ఆసుపత్రిలో డెలివరీలు (ప్రసవాలు) సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందికి చెప్పినారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రము లో వ్యాధి నిరోధక టీకాల నమోదు రిజిస్టర్లు తనిఖీ చేసినారు, అలాగే ఎం సి హెచ్ కిట్టు మరియు ఎన్ సి డి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ వీనిల మేడం,పి హెచ్ ఎన్ సత్యామ్మ, హెల్త్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, ఫార్మసిస్ట్ కుమారి, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు.

## గుమ్మడం తాండ ముత్యాలమ్మ పండుగ లో పాల్గొని

- అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న
- శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్

**శ్రీరంగాపూర్, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**




గుమ్మడం తాండ ముత్యాలమ్మ పండుగ లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్న శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ తదనంతరం రాజు నాయక్ నివాసంలో ఏర్పాటుచేసిన భోజనా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, ఉపాధ్యక్షులు విష్ణు,మండల రైతు సంఘం అధ్యక్షులు పి.రాములు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి సోప్పరి రమేష్, ల్యాబ్ సురేష్, తాటిపాముల సుకన్ నాయక్, వడ్డే సూరి, కుమ్మరి శేఖర్, కుమ్మరి వెంకటయ్య, పిల్లి కండ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కరువు సహాయక చర్యలు చేపట్టండి

- ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇవ్వాలి
- 200 రోజులు ఉపాధి పని కల్పించాలి
- తాసిల్దార్ కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి



**దేవనకొండ, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

గత ఖరీఫ్,రబి సీజన్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీవ్ర కరువుని నెలకొని రైతాంగానికి తీవ్ర నష్టాన్ని చూపిందని. ఈ నేపథ్యంలోనే మండలంలోని రైతులు ,రైతు సంఘాలు డిమాండ్ మేరకు మండలాన్ని కరువు ప్రకటించి పరిహారం అందజేస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు స్థానిక తహసిల్దార్ కు కరువు సమస్యలపై వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వీరశేఖర్,అశోక్ లు మాట్లాడుతూ గత సంవత్సరం కరువు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని ఎకరాకు వేలకు వేల పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర నష్టం చవిచూసారని అయితే ప్రభుత్వం మాత్రం అరకోర సహాయంతో రైతులకు న్యాయం చేయలేదని ఎకరాకు 20 వేల పరిహారం తో రైతులకు కాస్తయినా న్యాయం జరిగేదని వారి పేర్కొన్నారు. అదేవిధంగా కరువు ప్రకటించిన ప్రాంతాల్లో కరువు సహాయక చర్యల్లో భాగంగా ఈ ఖరీఫ్ మరియు రబీ సీజన్లో రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం సరఫరా చేయాలని తద్వారా రైతాంగని ఆదుకోవాలని వారి కోరారు అదేవిధంగా నకిలీ విత్తనాలు,మందుల బెడద నుండి రైతులను కాపాడుకునేందుకు అధికారులు నిత్యం విత్తనాలు, ఎరువులు దుకాణాలపై తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు అదేవిధంగా పూర్తిగా వ్యవసాయ పనుల మీద ఆధారపడుతున్న కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని 200 రోజుల పని దినాలు కల్పించాలని వారు కోరారు ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ ఈ సమస్యలపై ఉన్నతా అధికారులకు విన్నవించి పరిష్కారానికి తగు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రామాంజనేయులు ,రాముడు, నాగన్న, వీరంజి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వెక్టార్బార్న్ కన్సల్టేషన్ ఆఫీసర్స్ కరివేముల సందర్శన



**దేవనకొండ, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు రాష్ట్ర కీటక జనత వ్యాధుల నియంత్రణ ఆఫీసర్లు డెంగ్యూ వ్యాధుల వెరిఫికేషన్ లో భాగంగా గతంలో కరివేముల గ్రామం లోవచ్చిన డెంగ్యూ కేసులను సందర్శించివాటికి జరిగిన ఆంటీ లార్వా ఆపరేషన్ను పరిశీలించడం జరిగినది అదేవిధంగా గ్రామంలో లార్వా డెన్సిటీ ఎక్కడైనా ఉందేమో అని గ్రామంలో చాలాచోట్ల పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి వారు కొన్ని సూచనలు చేయడం జరిగినది ప్రతి డ్రైడే ఫ్రైడే ను ఖచ్చితముగా గ్రామంలో ఇంటింటికి తిరిగి చేయాలని లార్వా ఉంటే వాటిని వెంటనే తొలగించాలని అలాగే జ్వరం కేసులు ఉంటే రక్త పూత నమూనాలు తీసి ల్యాబ్ కు పంపాలని ఆయన కోరారు అదేవిధంగా డెంగ్యూ కేసులను వచ్చిన ఏరియాలో నాలుగు వారాలు కచ్చితంగా ఆంటీ లార్వా ఆపరేషన్ జరగాలని జరగాలని ఆయన తెలియజేశారు.



# పారిశుధ్యం లోపించి కంపు కొడుతున్న కాలనీలు





- పట్టించుకోని పంచాయతీ, మండల అభివృద్ధి అధికారులు..

**రుద్రవరం, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

రుద్రవరం మండలంలో గత ఐదు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చినుకు పడితే చిత్తడే అన్న చందంగా పారిశుధ్యం లోపించిందని స్థానికులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోయి మురికి కూపలుగా తయారై దుర్వాసన వెదజల్లుతున్నాయని ప్రధాన రహదారులు నిలువ చేరిన నీరు మురికిగా తయారై ముక్కుపుటాలం అదిరేలా దుర్గంధం మీద వెదజల్లుతుండడంతో దీనివల్ల ప్రజలు అటువైపు వెళ్లే బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. అలాగే కాలనీలో మురికికుంటలతో పాటు చెత్త చెదారం నిల్వ ఉంచడంతో దుర్వాసనతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షాలు కురిస్తే పారిశుధ్యం లోపిస్తుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంచాయతీ కార్యదర్శులు మండల అభివృద్ధి అధికారులు తెలిసిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించడం లేదని ప్రజల ఆరోగ్యం పై వారికి బాధ్యత లేదా అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు . ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



# ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు అధిక దిగుబడులు సాధించవచ్చు

**దేవనకొండ, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులోని మోడల్స్ ఎటిఎం, డాట్ ప్రూఫ్, పి యం డి ఎస్, పలు పంటలు, అంతరపంటలు, కిచెన్ గార్డెన్స్ వంటి మోడల్స్ వేసి ఆరోగ్యకరమైన పంటలు, అధిక దిగుబడులతో పాటు నిరంతరాదయం పొందవచ్చు అని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యస్. చంద్రశేఖర్ కన్సల్టెంట్ రాజేశ్వర్ తెలియజేశారు. బుధవారం పత్తికొండ డివిజన్ దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామ రైతు మల్లికార్జున పొలంలో డాట్ ప్రూఫ్ మోడల్స్ వేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కర్నూలు జిల్లా డిపిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పాటించి పండించిన ఆహారం తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా, దీర్ఘకాలంలో పర్యావరణం దెబ్బతినకుండా భవతరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పండించిన పంటలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని అన్నారు. ఈరోజు మనం కంచంలో తినే అన్నం భూమాత ప్రసాదమే మనుషుల నిర్లక్ష్యం కారణంగా నేల ఒట్టిపోతుంది. పంటలకు వాడుతున్న రసాయనాల కారణంగా సాగు భూమి నిస్సారమైపోతుంది. నేల సేంద్రియ కర్బన పదార్థాలను కోల్పోయి పంటల సాగుకు పనికి రాకుండా పోతుతుంది అని తెలిపారు.
రసాయనాలు వాడి పండించినటువంటి ఆహారం తిన్న నేలతల్లి బిడ్డలమైన మన ఆరోగ్యం కూడా అంతకంతకు క్షీణిస్తుంది. నేల నిర్వహణలో దీర్ఘకాలం మనగలిగే నిర్వహణ పద్ధతులను ప్రచారం చేస్తూ భూమిని, ఆహారం, నీటి అవసరాలను సమర్ధవంతంగా వినియోగించుకోవడం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. రసాయనరహిత వ్యవసాయ పద్ధతులు వదిలేసి ప్రకృతికి దగ్గర అవ్వాలి అన్నారు. నేల, నీరు, గాలి వంటి సహజ వనరులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాయి, వ్యవసాయంలో రసాయనాలతో నిండిపోయి నీటి వనరులు దెబ్బతింటున్నాయి నేల ఉత్పాదకత శక్తి తగ్గిపోతుంది. పర్యావరణం దెబ్బతింటుంది. నీటి వనరులు, అడవులు, జీవవైవిధ్యం, తీరప్రాంత పర్యావరణం బాగా నష్టపోతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే భవిష్యత్తు తరాల మొనగాడా ప్రమాదాల్లో పడింది. కావున భవిష్యత్తు తరాలలో కాపాడుకోవడం కోసం విషరహిత సమాజస్థాపన అందరి బాధ్యత అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులందరికీ పూర్తిస్థాయి అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఎక్కువ రకాల పంటలు వేసుకొని ఆదాయంతోపాటు నేలలో జీవపదార్థం, భూసారం పెరుగుతుంది. మొక్కలు పెరగడానికి అవసరమైన పోషకాలని నేలలో ఉంటాయని రైతులకు అర్థమయ్యే విధంగా సిబ్బంది తెలియజేయాలిని అన్నారు. పలు పంటల సాగు చేయడం వల్ల నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది. జీవవైవిధ్యం పెరిగి మొక్కలకు పోషకాల లభ్యత పెరుగుతుంది. చీడపీడలు, తెగుళ్ళను తట్టుకోగలుగుతుంది. నేల కోతను అరికడుతుందని నేలగుల్ల వారి వాన పాముల వృద్ధి జరుగుతుందని తెలిపారు. అలాగే విత్తన గుళికల తయారీ విధానం, వాటి లాభాల గురించి తెలిపారు.
మహిళలందరూ తమ ఇంటి ముందు ఉన్న స్థలాల్లో కిచెన్ గార్డెన్స్, లేదా సూర్య మండలం వంటి వాటిలో ఆకుకూరలు, కూరగాయలు వేసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి ఆరోగ్యకరమైనటువంటి ఆహారం తీసుకోవాలని తెలిపారు. నేలను కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు స్థిరమైన, సుస్థిరమైన, సజీవనరుగా అందించడం మన అందరి బాధ్యత. కానీ ఇప్పుడు మనం స్వయం కృతపరాధంతో నేల ఆరోగ్యం బాగా దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తునారని అన్నారు.



నేలపై మానవజాతి మనుగడ కొనసాగాలంటే ప్రకృతి వనరుల విద్వాంసాన్ని ఆపాలని %శ్రీ%సూచిస్తున్నారు. భూమిని కాపాడటమే కాదు, భూమి మీద వున్న ఉనికిని కాపాడడం అందరి బాధ్యతఅన్నారు. నేలలో నిక్షేపాలు అపరిమితం కాదు పరిమితమైనవి. నేలను కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు స్థిరమైన, సుస్థిరమైన, సజీవనరుగా అందించడం మన అందరి బాధ్యత అన్నారు. కావున భవిష్యత్తు తరాలను కాపాడుకోవడం కోసం విషరహిత స్థాపన అందరి బాధ్యత. మట్టి ఆరోగ్యమే మనిషి ఆరోగ్యమనే తాత్వికతతో వ్యవసాయాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి పర్యావరణంగా స్థిరమైనదిగా తయారు చేయడానికి, రైతుల జీవన ప్రమాణాలు పెంచడానికి, నేల, నీరు, వంటి సహజ వనరులను ఉపయోగించి మంచి ఫలితాలు సాధించడానికి ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుంది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలను సాగు చేసి పండించినటువంటి ఆహారం తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా దీర్ఘకాలంలో పర్యావరణం దెబ్బ తినకుండా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వనరులను అందించే దిశగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో నాచురల్ ఫార్మింగ్ అసోసియేట్స్, మల్లికార్జున,భుజేశ్వరుడు, యం. టి.సుధాకర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీ హబ్, టీ వర్క్స్‌లకు కొత్త సీఈఓలు

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

టీ హబ్, టీ వర్క్స్‌లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త సీఈఓల నియమించింది. టీ -వర్క్స్ సీఈవోగా జోగిందర్ తనికెళ్ల, టీ హట్ సీఈవోగా సీతా పల్లచోళ్లను నియమిస్తూ ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఈ పదవుల్లో మూడేళ్ల పాటు కొనసాగుతారని జయేష్ రంజన్ తెలిపారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మే । 23 । 2024



# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

- ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే
- ధాన్యం సేకరణకు కేంద్రం సిద్ధంగా ఉంది
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):

రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్‌యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో 2 నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బోనస్ ఇచ్చి కొనడానికి మీకు బాధ ఏంటని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుల్ని దగా చేసిందన్నారు. కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పారు? వరికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని చెప్పి యే ఒకటి కూడా అమలు చేసేలా లేదన్నారు. రైతులను నయవంచన చేసి అధికారం లోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు పెడుతూ ప్రజలకి మాత్రం పంగనామాలు పెడుతుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతుందన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతులకు చేయి ఇస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంత ధాన్యం పండిన యే రకం అయినా కేంద్రం కొంటుంది? రైతులకు అండగా కేంద్రం ఉంటుంది? డబ్బులు చెల్లిస్తుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది .. దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఖరీఫ్ సీజన్ ది రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదన్నారు. రబీలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందం చేసుకుంటే 33 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించింది ఈ ప్రభుత్వం అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తిన ? కొనుగోలు మాత్రం నామ మాత్రంగా నత్తనడకన నడుస్తుంది?రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న కోనుగులు చేసింది 75 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అన్నారు. సోనియమ్మ రాజ్యం అంటే రైతుల కన్నీళ్లు చూడడమా అని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఎఫ్‌సిఐకి చేరే వరకు అయ్యే ఖర్చు మొత్తం భరుస్తుంది? రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక్క పైసా కూడా భారం కూడా పడదు? ఇంకా కమిషన్ ఇస్తుంది కేంద్రం? కమిషన్ డబ్బులతో నే ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దొడ్డు రకం వేస్తే అడ్డుకుంటామని సీఎం అంటున్నారని తెలిపారు. ఇప్పుడు ఎందుకు బోనస్ చెల్లించడం లేదో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. మీ గారెంటీలు గారడీలు కాకుంటే తెలంగాణ ఓట్ల మీద మీకు గౌరవం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఇప్పుడు కళ్ళాలలో ఉన్న దాన్యం కు బోనస్ చెల్లించి కోనాల్సిందే అని డిమాండ్ చేశారు. ధాన్యం మీద కనీస ధర 61 శాతం కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. సన్న బియ్యం కి వెయ్యి బోనస్ ఇవ్వాలన్నారు. మిగతా ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం వెయ్యి రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. రుణమాఫి చేయని కారణంగా రైతులు కొత్తగా రుణం తెచ్చుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు రైతులు అప్పులు ఎక్కడ తెచ్చుకోవాలి? రైతు బతుకు ఏంది? అని ప్రశ్నించారు. ఆగస్టు లో రుణమాఫీ చేస్తారనే నమ్మకం లేదన్నారు. ఆగస్టు వరకు వర్షాలు పడకుండా రేవంత్ రెడ్డి ఏమైనా ఆపుతారా? అని వ్యంగాస్త్ర వేశారు. 6 గ్యారంటీల పై సోనియమ్మ సంతకంతో ఇంటింటికి లెటర్ రాసింది కాంగ్రెస్ అన్నారు. భారత దేశాన్ని మోసం చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ ఆలోచన గుంట నక్క కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు.ఎన్ని తరాలు మారినా కాంగ్రెస్ తీరు మారదన్నారు. 15 వందల తెలంగాణ బిడ్డల ప్రాణాలు తీసినందుకు సోనియా గాంధీ నీ జూన్ 2 న ఆవిర్భావ దినోత్సవం కు పిలుస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సోనియా గాంధీ ఎలా వస్తారు? అని మండిపడ్డారు. తెలంగాణను ప్రజలు దంచి తెచ్చుకున్నారు? సోనియా ఇవ్వలేదన్నారు. సోనియా వారసత్వ రాజకీయాలకు నాయకురాలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల పోరాటం చేసి సుష్మ స్వరాజ్ పోరాటం తో తెలంగాణ వచ్చిందన్నారు. మార్కెట్ యార్డు లు విజిట్ చేస్తానని కిషన్ రెడ్డి అన్నారు.

## రాజకీయ కుట్రలతో 150 కోట్లు సీజ్ చేయించారు

- రాజంపేట ఎంపి అభ్యర్థి బషీద్

హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నానని రాజంపేట కాంగ్రెస్ ఎంపి అబ్యర్థి బషీద్ అన్నారు. పార్టీ నన్ను గుర్తించి రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా టికెట్ ఇచ్చింది. నేను ప్రచారం చేసుకునేందుకు రాజంపేట వెళ్తే బీజేపీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి , ఇతర రాజకీయ నాయకులు నన్ను చాలా ఇబ్బందులు గురి చేశారు. నా అనుచరులందరినీ అపహరించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చాం. ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయ ప్రత్యర్థిగా చూస్తూ ఇబ్బందులు పెట్టడం సరికాదు. నాకు ఐటీ నోటీసులు ఇప్పించి, 150 కోట్ల రూపాయలు సీజ్ చేయించారు. కోర్టులపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో వీటిని ఎదుర్కొంటాను. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజంపేటలో నేను ఎంపీగా గెలవడం ఖాయం. అతి కొద్ది సమయమే అక్కడ క్యాంపెయిన్ చేశాను. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎంపీగా గెలిచి కాంగ్రెస్ పార్టీ, స్థానిక ప్రజలు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాననే ఆత్మవిశ్వాసంతో ఉన్నానని ఎస్ కే బషీద్ చెప్పుకొచ్చారు.

## గాడి తప్పుతున్న నేతల ప్రచారం

ప్రధాన పార్టీల తీరుపై ఇసి ఆగ్రహం
కాంగ్రెస్, బిజెపి అధ్యక్షులకు నోటీసులు

న్యూఢిల్లీ,మే22(పీపుల్స్ మోటివేషన్):

సార్వత్రిక ఎన్నికల ప్రచారాల్లో నిమగ్నమైన ప్రధాన రాజకీయ పార్టీలు.. విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలో అగ్ర నేతలు, ముఖ్య ప్రచారకర్తలు చేసే ప్రసంగాలు గాడి తప్పుతున్నాయంటూ ఎన్నికల సంఘం కన్నెర్ర చేసింది. ప్రచారాల్లో కుల, మత ప్రస్తావనలను తీసుకురావడంపైనా విరుచుకుపడింది. నేతల ప్రచారశైలిలో మార్పు రావడం లేదని, ఇకనైనా సరిదిద్దుకోవాలని పేర్కొంటూ భాజపా, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రచారాల్లో మతపరమైన అంశాలకు దూరంగా ఉండాలని భాజపా, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల సంఘం సూచించింది. ముఖ్యంగా సమాజంలో విభజనకు దారితీసే ప్రసంగాలను వెంటనే ఆపాలని భాజపాకు స్పష్టం చేసింది. రాజ్యాంగం రద్దవుతుందనే తప్పుడు అభిప్రాయం కలిగించే ప్రకటనలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్‌ను ఆదేశించింది. అగ్నివీర్ వంటి పథకాలపై ప్రసంగాలు చేసేటప్పుడు.. సాయుధ బలగాలను రాజకీయం చేయవద్దని పేర్కొంది. భాజపా, కాంగ్రెస్‌లు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం, వాటిని సమర్థించుకోవడాన్ని ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. అధికారంలో ఉన్న పార్టీ మరింత బాధ్యతగా వ్యవహరించాలన్న ఈసీ.. ప్రతిపక్ష పార్టీకీ ఈ విషయంలో మినహాయింపు లేదని పేర్కొంది. ఎన్నికల వ్యవస్థపై భారత ఓటరుకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను ఈసీ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించదని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే ప్రచారాల్లో సంయమనం పాటించి, ప్రసంగాలను సరిచేసుకునేలా స్టార్ క్యాంపెయినర్లకు సూచించుకోవాలని రెండు జాతీయ పార్టీలకు ఈసీ సూచించింది.

## పుష్ప పల్లకి వేడుకల్లో పాల్గొన్న శెట్టి విజయ్ కుమార్

- స్వామి వారి పల్లకి సేవలో పాల్గొనడం సంతోషంగా ఉంది...
- స్వామి వారి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం...
- ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు? శెట్టి విజయ్ కుమార్





ఆళ్లగడ్డ, మే 22 (పీపుల్స్ మోటివేషన్):-

అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వైశాఖమాస నృసింహ జయంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎగువ అహోబిలంలోని శ్రీ జ్వాలా నరసింహస్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లను విశేష స్వర్ణాభరణాలతో రథంపై, పుష్ప పల్లకిలో అలంకరించి మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. బుధవారం ఎగువ అహోబిలంలో స్వామివారికి చక్రస్నానం, దిగువ అహోబిలంలో శ్రీ నరసింహ స్వామి జయంతి 108 కలశ తిరుమంజనం ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ సంఘం నేత శెట్టి విజయకుమార్, సతీమణి లక్ష్మీదేవి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు,అంగం శివ రాయల్(జర్నలిస్ట్) శ్రీ నరసింహ స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, స్వామి వారి పల్లకి సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ, సహకారం అందిస్తానని చెప్పారు. భక్తులందరూ స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనోజ్, సంతోష్,హరి, బండి రామచంద్రుడు, జగదీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పిన్నెల్లి పట్టివేత

- సంగారెడ్డి సమీపంలో గెస్ట్‌హౌజ్‌లో అరెస్ట్

హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):

ఈవీఎంను ధ్వంసం చేసి, హింసాత్మక ఘటనలకు పాల్పడిన కేసులో మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా గాలించి సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇస్నాపూర్ లోకేషన్ గురించి మాచర్ల పోలీసులు.. పటాన్‌చెరు పోలీసుల సహకారం తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకోగలిగారు. పోలింగ్ రోజు మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రెంటచింతల మండలం పాల్వాయిగేటు (పోలింగ్ కేంద్రం 202)లో ఈవీఎంను ధ్వంసం చేసిన ఎమ్మెల్యేపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఐపీసీ, ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి, ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదయ్యాయి. ఈనెల 20నే పిన్నెల్లిపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

## మోడీకి సరితూగే వ్యక్తి దేశంలో లేరు

- అసాధ్యం అనుకున్నవన్నీ సుసాధ్యం చేశారు
- పివోకెను కలుపుకోవడానికి ప్లాన్ సిద్ధం
- రాజ్యసభ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్

నల్లగొండ,మే22(పీపుల్స్ మోటివేషన్):

ప్రధాని మోడీకి సరితూగే వ్యక్తి దేశంలోనే లేరని బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ అని కొనియాడారు. కాశ్మీర్ లాల్ చౌక్ లో రాహుల్, ప్రియాంక స్వేచ్ఛగా తిరిగేలా చేశారని చెప్పారు. తూటాలతో ఉండే కాశ్మీర్ నేడు లక్షలాది మంది పర్యాటకులతో సందడిగా మారిందంటే దానికి మోదీ కారణమన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారని చెప్పారు. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు లక్ష్మణ్. గ్యారెంటీలు, ఉచితాల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతి పై రేవంత్ సర్కార్ ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. యాదాద్రి జిల్లాలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వ్యతిరేకతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని లక్ష్మణ్ అన్నారు. గ్యారెంటీ లు, ఉచితల పేరు మీద మనం కట్టిన పన్నుల డబ్బులను వృధా చేస్తున్నారని, కేసీఆర్ వేల కోట్లు దోచుకొని రేవంత్ రెడ్డి కి చిప్ప చేతికి ఇస్తే ఆ చిప్ప పట్టుకొని పదహారు వేల కోట్లు అప్పు తెచ్చిడన్నారు లక్ష్మణ్. అంతేకాకుండా.. ఢిల్లీకి రెండు వేల కోట్ల రూపాయల కప్పం కట్టిన రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం, విద్యుత్ మీద జరిగిన అవినీతి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపడానికి మోడీ యాక్షన్ ఎ÷-లాన్ అని ఆయన అన్నారు. ఇకపోతే నల్లగొండ బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలేసిందని ఆమె అన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఏమైందో కాంగ్రెస్ నేతలు చెప్పాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పాలనలో పాలనరాహిత్యం అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం లేదు.. గెలిపిస్తే ప్రయోజనం కూడా లేదన్నారు డీకే అరుణ. నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు తెలిసిన ఏకైక వ్యక్తి బీజేపీ అభ్యర్థి అని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బిజెపి అభ్యర్థి విజయమే పరిష్కారమన్నారు.

## ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు

- ఇద్దరు మహిళా భక్తులు దుర్మరణం

చండీఘడ్,మే22(పీపుల్స్ మోటివేషన్) :

పంజాబ్‌లోని లూధియానా సమీపంలోని సమ్రాలా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇక్కడి చహేలా గ్రామంలో ఉదయం భక్తులతో నిండిన టూరిస్ట్ బస్సు హైవేపై ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది.దీంతో బస్సులో ఉన్న ఇద్దరు మహిళా భక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, 15 మందికి పైగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. అనంతరం క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మీనాక్షి (51), సరోజబాల (54)గా గుర్తించారు. ఇండోర్‌లో నివసించే రిషబ్ మాట్లాడుతూ.. మేము ఇండోర్ స్థానికులమని, బస్సులో కేదార్‌నాథ్‌కు వెళ్తున్న వారంతా రైతు కుటుంబానికి చెందినవారని చెప్పారు. ప్రజలందరూ చార్ధామ్‌లో ఉన్న కేదార్‌నాథ్‌ను సందర్శించడానికి వెళ్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు మేము హరిద్వార్ నుండి అమృత్‌సర్‌కు బయలుదేరాము. ప్రమాదం జరిగిన వెంటనే ఒక్కసారిగా కలకలం రేగింది. దేశం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు ప్రతి సంవత్సరం చార్ధామ్ యాత్రకు వెళతారు. ఉత్తరాఖండ్ చార్ధామ్ యాత్రకు ఈసారి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారు. గత 10 రోజుల్లో ఏడు లక్షల మందికి పైగా భక్తులు నాలుగు క్షేత్రాలను దర్శించుకున్నారు. అయితే ఈసారి ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. తీర్థయాత్రకు వచ్చిన పలువురు భక్తులు దేవుడిని దర్శించుకోకుండానే తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారు. ఛార్ధామ్ తీర్థయాత్ర కోసం పరిపాలన తాత్కాలిక నమోదు ప్రక్రియను కూడా ప్రారంభించింది. అయితే ఇప్పటివరకు దాదాపు నాలుగు వేల మంది భక్తులు రిషికేశ్ నుండి ఇంటికి తిరిగి వచ్చారు. ఉత్తరాఖండ్‌కు చేరుకున్నా పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోలేకపోవడం దురదృష్టకరమని తిరిగి వచ్చిన యాత్రికులు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎపిలో ఎన్నికల అక్రమాలతో ఆందోళన

- ఒత్తిడిలో ప్రభుత్వ ఉద్యోగులు
- కౌంటింగ్ డ్యూటీ చేసేందుకు విముఖత
- సెలవుల కోసం రిటర్నింగ్ అధికారులకు మొర ?

**అమరావతి,మే22(పీపుల్స్ మోటివేషన్) :**

ఎపిలో ఎన్నికల అక్రమాలతో ఆందోళనలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారు. కౌంటింగ్ డ్యూటీ చేసేందుకు విముఖత చూపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సెలవుల కోసం రిటర్నింగ్ అధికారులకు మొర పెట్టుకున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన వైకాపా, పల్నాడు, నరసరావుపేట, అనంతపురం లోని తాడిపత్రి, తిరుపతిలో పెద్దఎత్తున వైసీపీ మూకలు హింసకు పాల్పడ్డారు. అలాగే వైసీపీ అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వీరి ఒత్తిళ్లు తట్టుకోలేక ఎన్నికల సంఘాన్ని రిటర్నింగ్ అధికారులు సెలవులు అడుగుతున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో డ్యూటీలు చేయలేమని అంటున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సమస్యాత్మక జిల్లాల నుంచి ఈసీకి రిటర్నింగ్ అధికారులు సెలవులు కావాలని విజ్ఞప్తులు పంపుతున్నారు. పోలింగ్ సమయం నుంచే ఈసీకి ఆర్వోలు విజ్ఞప్తులు చేస్తున్నారు. వైసీపీకి చెందిన అభ్యర్థుల అసభ్యకరమైన మాటలు వినలేకపోతున్నామని ఈసీకి ఫిర్యాదు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థుల ఒత్తిళ్లు ఈసీకి ఆర్వోలు నివేదిస్తున్నారు. కౌంటింగ్ రోజు వరకూ విధులు నిర్వహించే పరిస్థితి రాష్ట్రంలో లేదంటూ విజ్ఞప్తుల్లో ఈసీని రిటర్నింగ్ అధికారులు అభ్యర్థిస్తున్నారు. ఆర్వో బాధ్యతల నుంచి తప్పించాలంటూ ఈసీని రిటర్నింగ్ అధికారులు వేడుకుంటున్నారు. ప్రత్యేకించి రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి ఆర్వోలపై అధికార పార్టీకి చెందిన నేతలపై ఒత్తిళ్లు తీసుకువస్తున్నారు. అధికార పార్టీ నేతల నుంచి వస్తున్న బెదిరింపులతో భయాందోళనల్లో రిటర్నింగ్ అధికారులు ఉన్నారు. కేవలం ఐఏఎస్ అధికారులు మాత్రమే ఈ వత్తిళ్లను తట్టుకోగలరని ఎన్నికల సంఘాన్ని నివేదిస్తున్నారు.



## ఢిల్లీ నార్త్‌బ్లాక్‌కు బాంబు బెదిరింపు

- తనిఖీలు చేపట్టిన పోలీసులు

**న్యూఢిల్లీ,మే22(పీపుల్స్ మోటివేషన్):**

దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ కార్యాలయ నార్త్ బ్లాక్‌కు బుధవారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో సంబంధిత అన్ని భద్రతా విభాగాలను అప్రమత్తం చేశారు. నార్త్ బ్లాక్ వద్ద పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు.కంట్రోల్ రూంకి ఆగంతకుల నుంచి మెయిల్ వచ్చిందని.. దీంతో బాంబ్ స్క్వాడ్ బృందాలు నార్త్ బ్లాక్ వద్దకు చేరుకుని విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు అనుమానాస్పదంగా ఏదీ కనిపించలేదని, ఆకతాయిల పనిగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నార్త్ బ్లాక్ వీవీఐపీ ఏరియా కావడంతో అప్రమత్తం అయ్యారు. ఇందులో హోం మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ వంటి అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఏప్రిల్‌లో సైతం ఢిల్లీలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్‌లు వచ్చాయి.కొన్ని వారాల క్రితమే ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని 100 పాఠశాలలకు బాంబు బెదిరింపు మెయిల్‌లు వచ్చాయి. బాంబు బెదిరింపులతో రాజధాని ప్రజలు ఉలిక్కిపడ్డారు. తాజాగా మరో బెదిరింపు మెయిల్ రావడం అధికారుల్లో కలవరం సృష్టిస్తోంది. ఢిల్లీలో నిఘాను మరింత పటిష్టం చేయాలని పౌరులు కోరుతున్నారు.

## ఫలితాలు వెలువడ్డ గంటల్లోనే ప్రధాని అభ్యర్థి

- ఇదేమీ బ్యూటీ కాంటెస్ట్ కాదన్న జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని ఎవరన్నది వ్యక్తుల మధ్య బ్యూటీ కాంటెస్ట్ కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. జూన్ 4వ తేదీన ఎన్నికల తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే ప్రధానమంత్రి అభ్యర్థిని ఎన్నుకుంటామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ చెప్పారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి నరేంద్ర మోదీ పై 'ఇండియా' కూటమి తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు జైరామ్ రమేష్ బుధవారంనాడు ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ఇదేమీ వ్యక్తుల మధ్య 'బ్యూటీ కాంటెస్ట్' కాదన్నారు. ఏకాభిప్రాయంతోనే ప్రధానమంత్రిని 'ఇండియా' కూటమి ఎన్నుకుంటుందని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించిన మరుసటి రోజే జైరామ్ రమేష్ తాజా వ్యాఖ్యలు చేశారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడగానే 26 భాగస్వామ్య పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఏకాభిప్రాయంతో ప్రధానమంత్రిని ఎన్నుకుంటామని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. 2004లో యూపీఏ ప్రభుత్వం అనుసరించిన పక్రియనే తాము పాటిస్తామని చెప్పారు. 2004లో ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ పేరును ప్రకటించడానికి నాలుగు రోజులు పట్టిందని జైరామ్ రమేష్ తెలిపారు. ఈసారి రెండు రోజులకు మించి పట్టకపోవచ్చని, కొద్ది గంటల్లోనే పేరుపై నిర్ణయం ఉండొచ్చని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండొచ్చా అనే ప్రశ్నకు, అతిపెద్ద పార్టీ తరఫు అభ్యర్థి ప్రధాని కావడం అనే ఫార్ములాను అనుసరించవచ్చన్నారు. 'ఇండియా' కూటమి ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికలకు వెళ్లడంపై నరేంద్ర మోదీ ఇటీవల వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులకు విపక్ష కూటమి ఎ÷-లాన్ చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆయన వాదనను మల్లికార్జున్ ఖర్గే తోసిపుచ్చారు. యూపీఏ కూడా గతంలో వివిధ పార్టీల కూటమిగా ఉందని, ఒకే ప్రధానితో ఐదేళ్లు పాలన సాగించిందని గుర్తు చేసారు. యూపీఏ-1, యూపీఏ-2 హయంలో భాగస్వామ్య పార్టీల మద్దతుతో పూర్తి కాలం పాలన సాగించామన్నారు. 10 ఏళ్ల పాటు మన్మోహన్ సింగ్ దేశాన్ని పాలించారని చెప్పారు.

## మారిన టిఎస్ ఆర్టీసీ పేరు

**ఇకనుంచి టిజిఎస్ ఆర్టీసీగా మార్పు**

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ఆర్టీసీ పేరులో మార్పు చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు టీఎస్ ఆర్టీసీగా కొనసాగగా.. ప్రస్తుతం టీజీఎస్‌ఆర్టీసీగా మారింది. ఇటీవల ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇక నుంచి నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, లెటర్ హెడ్‌లపై టీఎస్‌కి బదులు టీజీగా పేర్కొనాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం అనుమతి ఇస్తూ గెజిట్ జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, ప్రభుత్వ పరంగా టీఎస్‌గా రాసే విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని మార్పు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కేంద్రం అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటగా మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి టీఎస్ తొలగించి టీజీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మార్పులు చేయగా.. తాజాగా ఆర్టీసీ సైతం టీజీఎస్ ఆర్టీసీగా మార్పులు చేసింది. సంస్థ ఎండీ సజ్జనార్ సైతం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చడం జరిగిందన్నారు.

## సోరెన్ బెయిల్ పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

**రాంచీ,మే22(పీపుల్స్ మోటివేషన్):**

జార్కండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్‌కు షాక్ తగిలింది. లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ దాఖలు చేయాలని కోరుతూ హేమంత్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తిరస్కరించింది. ట్రయల్ కోర్టు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి మధ్యంతర బెయిల్ ఎలా మంజూరు చేయగలమని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. సోరేన్‌కు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది.

## వర్షాలు పడతాయని హెచ్చరికలు

- ధాన్యం కొనుగోళ్లలో కదలని అధికారులు
- సన్నాలకే బోసన్ అంటూ మెలిక పెట్టడం సరికాదు
- బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,మే22(పీపుల్స్ మోటివేషన్):**

తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందన్నారు. చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారని చెప్పారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని పేర్కొన్నరు. ఒక వేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం సన్నవడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 29 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు. రూపాయికి 95 శాతం దొడ్డువడ్లు పండించే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి , కేవలం ఐదు శాతం సన్నబడ్లు పండించే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాల కోసం రైతుల పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రులు కల్లాల్లో తిరిగేవాళ్లు. ఇప్పుడు ఒక్క మంత్రి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయం తెలుసుకోవడానికి మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతులకు వడ్ల బోనస్ విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. డబ్బాలో ఓట్లు పడి, సీల్ పడ్డాక రైతులకు చావు కబురు చల్లగా చెబుతున్నారని ధ్వజమెత్తారు. చిన్న కోడూరు మండల కేంద్రంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో హరీశ్‌రావు మాట్లాడి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అధికారంలోకి రావడానికి బాండ్ పేపర్ మీద 6 గ్యారెంటీలను రాసిన విధంగానే సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోనస్ విషయంలో ఆలోచించి సన్నవడ్లకే కాకుండా దోడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులను రైతులు గ్రామాల్లో నిలదీస్తారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 41 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**సిద్దిపేట,మే22(పీపుల్స్ మోటివేషన్):**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామ శివారులో డీసీఎం ద్వారా అక్రమంగా తరలిస్తున్న 41 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని చేర్యాల సీఐ శ్రీను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే పెద్దరాజుపేట గ్రామ శివారులో నూనె వెంకట్ అనే వ్యక్తి డీసీఎంలో రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామన్నారు. బియ్యం లోడ్ వెళు న్న డీసీఎం వ్యాన్ స్వాధీనం కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు .ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేసినా నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాల పై పటిష్టమై నిఘా ఏర్పాటు చేశామని, చట్టవ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో మరో మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 23న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. 24న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. 25న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

## పిన్నెల్లి పారిపోతుంటే ఏం చేశారు

- పోలీసుల తీరుపై ప్రత్తిపాటి ఆగ్రహం

**పల్నాడు,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని విపక్షాలు ప్రశ్నించాయి. హౌస్ అరెస్ట్‌లో ఉండగా పిన్నెల్లి సోదరులు ఎలా తప్పించుకుంటారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నిలదీశారు. పిన్నెల్లి సోదరులు పారిపోతుండ గా పోలీసులు ఏం చేస్తున్నారని అడిగారు. ఇంట్లో ఉన్న వారు తప్పించుకోవడం వీలవుతుందా..? అని ప్రశ్నించారు. నిజంగా పోలీసులకు చిత్తశుద్ది ఉంటే ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని కోరారు. అలా కాకుండా లేరు, తప్పించుకున్నారని కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రతిపాటి పుల్లారావు అన్నారు. హింస చెలరేగినా అదుపులోకి తీసుకురావడంలో సీఎస్, డీజీపీ విఫలం అయ్యారని మండిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటలనకు వారు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేయడంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించిందని గుర్తుచేశారు. సీఈసీ నుంచి ఆదేశాలు వస్తే కానీ అరెస్ట్ చేయాలనే స్పృహ రాష్ట్రంలోని అధికారులు, పోలీసులకు లేకపోవడం విచారకరమని ప్రతిపాటి పుల్లారావు అభిప్రాయ పడ్డారు. ఇవీఎం ధ్వంసం చేసిన ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చని ప్రతిపాటి పుల్లారావు అభిప్రాయ పడ్డారు. ఎమ్మెల్యే ఈవీఎం ధ్వంసం చేస్తే ఇన్ని రోజులు ఎందుకు ఉపేక్షించారని నిలదీశారు. ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకుండా శాశ్వతంగా నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.

## కారులోకి వెళ్లి బాలిక మృత్యువాత

**భద్రాద్రి కొత్తగూడెం, మే22(పీపుల్స్ మోటివేషన్):**

మణుగూరు మండలం సాంబాయిగూడెంలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరాడక మూడేళ్ల చిన్నారి కన్నుమూసింది. సాంబాయిగూడెంలో సాయి కుమార్, లిఖిత దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి కల్మిష అనే మూడేళ్ల కుమార్తె ఉంది. మంగళవారం సాయంత్రం లిఖిత నిద్రపోతున్న సమయంలో కల్మిష ఆడుకుంటూ ఇంటి బయటకు వెళ్లింది. తోటి పిల్లలతో ఆడుకుంటూ అక్కడే ఉన్న ఓ కారులోకి ఎక్కింది. ఆ సమయంలో కారు డోర్లు పడి లాక్ అయిపోయాయి. దీన్ని మిగతా పిల్లలు గమనించలేదు. కారులో లాక్ అయిన కల్మిష.. మిగతా పిల్లలను చూస్తూ ఏడుస్తూ ఉంది. కానీ బయటకు రాలేకపోయింది. ఈ క్రమంలోనే స్పృహ లేకుండా కారులోనే పడిపోయింది. సాయంత్రం సమయంలో గాలి దుమారం వస్తుండటంతో తన పాప కోసం లిఖిత బయటకు వచ్చింది. కానీ పాప కనిపించలేదు. దీంతో ఆందోళన చెంది చుట్టుపక్కల అంతా వెతికింది. ఇంతలో కారులో స్పృహ తప్పిన కల్మిష కనబడింది. కారు లాక్ తీసిన దంపతులు.. పాపను ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు.


పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక
గురువారం । మే । 23 । 2024



# బిఆర్ఎస్ ప్రభుత్వం కన్నా మెరుగ్గా కొనుగోళ్లు

- ఆనాడు వరికుప్పలపైనే రైతులు ప్రాణాలు వదిలారు
- ఇప్పుడు ధైర్యంగా పంటలు అమ్ముకుంటున్నారు
- సన్న ధాన్యం ప్రోత్సాహం కోసమే 500 బోనస్
- ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు లేకుండా రైతులకు మద్దతు
- బిఆర్ఎస్ అబద్దాలు ప్రచారం మానాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**



బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ధాన్యం సేకరణ వేయి పాళ్లునయమని, ఇది తెలంగాణ రైతుల అభిప్రాయం అనివ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసామని, చురుకుగా కొనుగోళ్లు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించేవారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్నబియాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్ల పెంపు గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసామని, ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష చేయిస్తున్నా మన్నారు. తరుగు, తాలు పేరుతో కోతలు లేవు.. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కేజీల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ.. ఈ దఫా మిల్లర్ల దోపిడీ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో కోతలకు మిల్లర్ల స్వస్తి చెప్పారని అన్నారు. దీంతో ప్రతి కింటా పై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ది చేకూర్చామన్నారు. రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతోందని, గతంలో 45 రోజులు పెట్టేదన్నారు. రైతు ఎంతో వడ్డీ నష్ట పోయేవాడు. కానీ ఇప్పుడు కేవలం 5 రోజుల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది దీంతో రైతుకు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు. వడ్డీలు కట్టాల్సిన అవసరం లేదు. ఆత్మగౌరవంతో ఇప్పుడు రైతు బతుకుతున్నాడని, కేసీఆర్ ప్రభుత్వంలో ఫసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేదన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ అందిస్తోందన్నారు. అంతే గాక, ఇక ముందు ఏ ఒక్క రైతు కూడా ఇలా నష్టపోకుండా, ప్రభుత్వమే రైతుల ప్రీమియం చెల్లించి పంట భీమా పథకాన్ని 3,000 కోట్ల రూపాయలు వెచ్చించి వానాకాలం నుండి అమలు చేస్తున్నామన్నారు. అలాగే తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరికుప్పలమీద రైతులు గుండె పగిలి చనిపోయారు. కానీ మాది రైతు ప్రభుత్వం అని తెలిసి రైతులు గుండె ధైర్యంతో బతుకుతున్నారు. అందుకే మనం దొడ్డు వడ్లు అమ్ముకొనుడెంది, సన్న వడ్లు కొనుక్కునుడేంది.. మనమే మనకు అవసరమైనంత సన్న వడ్లను ఉత్పత్తి చేసుకునేందుకు ఈ బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టాము. నాట్లేసుకునే సమయం దగ్గర పడుతుంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ఈ స్కీమును ప్రవేశపెట్టాం. భవిష్యత్తులో దొడ్డు వడ్లకు కూడా ఈ స్కీములు వర్తింప చేస్తాము. దొడ్డు వడ్లకు 500 రూపాయలు ఇప్పుడు ఇవ్వలేకపోయినా?మూడు నుంచి ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తూ, మిల్లర్ల ధాన్యం కోతను అరికడుతూ.. ప్రత్యక్షంగా అంతమేరా రైతుకు ఈ ప్రభుత్వం లబ్ది చేకూరుస్తోంది. అది తెలుసు కనుకనే తెలంగాణ రైతులు నిశ్చింతగా ఉన్నారు. రైతులను కాల్చుకుతిన్న టిఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కెసిఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్న నయా పైసా బోనస్ ఇయ్యలేదు అందుకే కేసిఆర్ ను ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు. అన్నదాతలార ఆలోచించండి..ఇది ప్రజా ప్రభుత్వం. ఎక్కడ దుబార చేయకుండా.. కెసిఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హామీలను నిలబెట్టుకుంటాం. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీల అమలు పక్రియను ప్రారంభిస్తామని చెప్పాము. ప్రారంభించి చూపించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను పూర్తి చేసి తీరుతాం. లేకుంటే ఓట్లే అడగం, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రకటనలు ఆపుకోవాలని తుమ్మల నాగేశ్వర రావు హితవు పలికారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఎందుకీ తిరకాసు

- తక్షణ కొనుగోళ్లతో రైతులకు ఊరట కల్పించాలి
- ఇస్తామన్న బోనస్ ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలి
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమయ్యిందని బీజేపీ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపుల్లో ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆందోలనలను పట్టించుకోవాలని అన్నారు. దేవుళ్లపై ఒట్ల పేరుతో ప్రజలకు కాంగ్రెస్ పంగనామం పెట్టిందని విమర్శించారు. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. వరి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడేమో ఆగస్టు 15లోగా చేస్తామని అంటున్నారని విమరశించారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని.. చాలా తక్కువ మంది మాత్రమే సన్న వడ్లు పండిస్తారని ఎంపి తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్దంగా ఉన్నా.. సేకరణలో ఎందుకు మడతపేచీలు పడుతున్నారని అన్నారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వర్షాలకు ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే మొత్తం ధాన్యం కొనేందుకు ఎన్ని నెలల సమయం పడుతుందని మండిపడ్డారు. వర్షాలు పడి ధాన్యం తడిచిపోతుంటే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. మంత్రులు గ్రామాల్లో తిరిగితే వాస్తవ పరిస్థితులు అర్థం అవుతాయని అన్నారు.

## 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

- ట్యాంక్‌బండ్‌పై బిసి జనసభ ఆందోళన

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని బీసీ జనసభ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీ జనసభ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అడ్డుకోబోయిన పోలీసులతో ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. దీనితో కాసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లా డుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. అయితే లోక్‌సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారన ఆరోపించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందిన కాంగ్రెస్.. మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వ కుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరాపార్కు దగ్గర వేలాది మందితో మహా ధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పుడు కూడా మొండిగా వెళ్ళితే.. జూన్ 15న సెక్రటేరియట్‌ను ముట్టడి చేయనున్నట్టు రాజారాం యాదవ్ ప్రకటించారు.

## ఎసిపి ఉమామహేశ్వరరావుకు 14రోజుల రిమాండ్

**చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు**



**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ టి.ఎస్.ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. అరెస్టు చేసిన అనంతరం అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం కోర్టులో హాజరుపర్చారు. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. మంగళవారం తెల్లవారుజామునే హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని ఏసీపీ ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 14 చోట్ల ఏకకాలంలో మరిన్ని బృందాలు సోదాలు జరిపాయి. ఉమామహేశ్వరరావు సోదరుడితోపాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఇవి కొనసాగాయి. సోదాల్లో భారీగా రూ.500 నోట్ల కట్టలను, ఆభరణాలను, 17 ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తుల పత్రాలను గుర్తించారు. ఇప్పటివరకు విశ్లేషించిన సమాచారం మేరకు ఆదాయానికి మించిన ఆస్తుల విలువ రూ.3.46 కోట్ల వరకు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రెట్టింపు ఉంటుందని భావిస్తున్నారు.

## సిఎస్ జవహర్ రెడ్డిని మార్చాలి

**కౌంటింగ్ ప్రక్రియకు ఆయనే అడ్డంకి: జనసేన**

**తిరుపతి,మే22(పీపుల్స్ మోటివేషన్):**

సిఎస్ జవహర్ రెడ్డిని మారిస్తేనే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందని జనసేన స్పష్టం చేసింది. డిజిపిని మార్చిన క్రమంలో సిఎస్‌ను కొనసాగించడం సరికాదని పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘానికి జనసేన పార్టీ బుధవారం లేఖ రాసింది. తిరుపతిలో, రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లు, అరాచకాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఆయన లేఖలో ప్రస్తవించారు. ఎన్నికల తర్వాతే రాష్ట్రంలో రౌడీయిజం, దాడులు ఎక్కువయ్యాయని చెప్పారు. ఏపీలో అల్లర్లు, అరాచకాలను ఆపడంలో సీఎస్ జవహర్‌రెడ్డి విఫలమయ్యారని మండిపడ్డారు. డీజీపీని మార్చినప్పుడు సీఎస్‌ను ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. సీఎస్ జవహర్ రెడ్డి వైసీపీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జవహర్ రెడ్డి సీఎస్‌గా ఉంటే కౌంటింగ్‌లో అక్రమాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. జవహర్ రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశామని తెలిపారు.జవహర్ రెడ్డి నిన్న వైజాగ్‌కు రహస్యంగా ఎందుకు వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. అల్లర్లపై సిట్ దర్యాప్తు సరిగ్గా లేదని చెప్పారు. పులివర్తి నానిపై దాడి చేసిన కేసులో అమాయకులను అరెస్టు చేశారని కిరణ్ రాయల్ ÷ర్ అయ్యారు.

## మరోమారు అధికారం ఎన్‌డిఎదే

- భారత్ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుదల
- బీజేపీ 305 సీట్లు గెలుచుకుంటుంది
- అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్ అంచనా

**న్యూఢిల్లీ,మే22(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికలు తుది దశకు వచ్చాయి. మరో రెండు విడతల్లో దేశంలోని 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు ముగియనున్నాయి. అయితే, ఈ సారి ఎన్నికల్లో మొత్తం అంకెల చుట్టూ తిరుగుతోంది. బీజేపీ స్వయంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమి మొత్తంగా 400 కన్నా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈసారి బీజేపీ కేవలం 200 కన్నా తక్కువ స్థానాలకే పరిమితమవుతుంది, ఇండియా కూటమి 300 స్థానాలను కన్నా ఎక్కువ గెలుచుకుని అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా బిజెపి 300కు పైగా సీట్లను గెల్చుకుంటుందని విశ్లేషణ చేశారు. ఈ క్రమంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 305 గెలుచుకుంటుందని అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్, గ్లోబల్ పొలిటికల్ రిస్క్ కన్‌స్టలెంట్ ఇయామ్ బ్రెమ్మర్ మంగళవారం జాతీయ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచ రాజకీయ దృక్కోణం లో భారత సార్వత్రిక ఎన్నికలు స్థిరంగా కనిపించే ఏకైక విషయమని, మిగతావన్నీ అమెరికా ఎన్నికలతో సహా సమస్యాత్మకంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయాలు నిశ్చితిలో ఉన్నాయని అన్నారు. ప్రపంచీకరణ కంపెనీలు కోరుకున్న విధంగా జరగడం లేదని చెప్పారు. రాజకీయాలు ప్రపంచ మార్కెట్లోకి ప్రవేశించడం..యుద్ధాలు, యూఎస్-చైనా సంబంధాలు, అమెరికా ఎన్నికలు అన్ని ఇందులో భాగమే అని అన్నారు. ఈ ఒత్తిళ్లు మరింత ప్రతీకూలంగా ఉన్నాయని, వాస్తవానికి రాజకీయంగా స్థిరంగా కనిపించే ఏకైక విషయం భారతదేశ ఎన్నికలే అని, మిగతావన్నీ సమస్యాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఏడు దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 295-315 సీట్లు గెలుస్తుందని అంచనా వేశారు. ఇదిలా ఉంటే ప్రముఖ ఎన్నికల వ్యూహాకర్త ప్రశాంత్ కిషోర్ కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. 2019లో సాధించిన సీట్లకు అటూ ఇటూగా లేదా, దాని కన్నా కొన్ని స్థానాలు ఎక్కువగా బీజేపీ గెలుచుకుంటుందని, ఆ పార్టీ చెప్పినట్లు 370 సీట్లు సాధించలేదని చెప్పారు. ప్రపంచంలోని పలు దేశాల్లో ఎన్నికలు ఉన్నాయని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ సున్నితమైన ఎన్నికల పక్రియను కలిగి ఉందని బ్రెమ్మర్ ప్రశంసించారు. బలమైన ఆర్థిక పనితీరు, స్థిరమైన సంస్కరణలతో మోడీ మూడోసారి గెలువబోతున్నారని అన్నారు. దశాబ్దాలుగా భారత్ పనితీరును పలు దేశాలు తక్కువగా చూసినప్పటికీ, ప్రస్తుత అమెరికన్ సీఈఓలు భారత్ వస్తున్నారని, తాము వృద్ధిని చూస్తున్నామని, భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడాన్ని చూశామని, బహుశా 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించొచ్చని ఆయన అన్నారు. మిగిలిన దేశాలతో తన స్నేహాన్ని నిర్వహిచే విషయంలో భారత్ శక్తివంతంగా మారడాన్ని ప్రపంచం చూస్తోందని చెప్పారు.

## అంగట్లో అమ్మకానికి శిశువ

**స్వచ్ఛంద సంస్థ చొరవతో బయటపడ్డ వ్యవహారం**

**హైదరాబాద్,మే22(పీపుల్స్ మోటివేషన్):**

నగరంలో 3 నెలల పసికందును అమ్ముతున్న ముఠాని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సభ్యసమాజం తలదించుకునేలా కొందరు మహిళలు ఈ దురాగతానికి పాల్పడ్డారు. వీరు మానవత్వం మరచి అంగట్లో ఆడబిడ్డను అమ్మకానికి బేరం పెట్టారు. ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా వీరి గుట్టు రాట్టయ్యింది. అక్షర జ్యోతి ఫౌండేషన్ కి చెందిన మహిళలు తమకు ఆడిపిల్ల కావాలని స్ట్రింగ్ ఆపరేషన్ చేయగా మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిరామకృష్ణ నగర్‌లో శోభారాణి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో ఆర్ ఎం పీ వైద్యురాలు శోభారాణి ఈ పని చేస్తుందని ఆమెని సంప్రదించగా, అమ్మాయి ని 4.50 లక్షలకు ఇప్పిస్తానని ఫోన్ ద్వారా చెప్పింది. దీంతో.. ముందుగా 10 వేలు అడ్వాన్స్ గా చెల్లించి, బుధవారం నాడు పాపకోసం వారు క్లినిక్ కు రాగ వేరే మహిళా అక్కడకు ఓ పాపతో వచ్చి వీరికి అప్పగించారు. దీంతో సంస్థ మహిళలు పోలీసులకు, మీడియాకు సమాచారంఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వీరందరిని పోలీస్ స్టేషనకు విచారణ కోసం తరలించారు. పేద కుటుంబం పిల్లలను పోషించడం భారమణి తల్లి చెప్పడంతో మానవత్వంతో అమ్మాయిని పిల్లలు లేనివారికి అమ్మానని శోభరాణి చెప్పడం కోసమెరుపు. శోభారాణి ఇంకా కొన్ని హాస్పిటల్ పేర్లు, చిలకనగర్‌లో మరో మహిళా ఆర్ ఏం పీ, మ్యారేజ్ బ్యూరో మహిళా పేర్లను వారి వివరాలను కూడా తెలియజేసినట్టు సమాచారం. వీరందరు కలిసి ఈ పని చేసినట్టు తెలియజేసింది.

## గుంటూరులో రియల్ వ్యాపారి హత్య

**గుంటూరు,మే22(పీపుల్స్ మోటివేషన్):**

గుంటూరు జిల్లాలో పట్టపగలు ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గుంటూరులోని సంజీవయ్య నగర్ మెయిన్ రోడ్ శ్రీనివాస చికెన్ సెంటర్ వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి కంచర్ల దేవానందంను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గత కొంతకాలంగా గుంటూరు నగరానికి దూరంగా జీవన సాగిస్తున్న దేవానందం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ నెలలో నగరానికి వచ్చాడు. ఈ క్రమంలో దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# చీరకట్టులో జాన్వీ అదుర్స్



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్టన్నింగ్ లుక్‌లో దర్శనమిచ్చారు. కంచి పట్టు చీర కట్టిన ఆ ముద్దుగుమ్మ.. తన అందాలతో ఆకర్షిస్తోంది. బ్లూ కలర్ శారీ కట్టుకున్న జాన్వీ.. ఆ పట్టు చీరపై క్రికెట్ డిజైన్ వేసుకున్నది. మిస్టర్ అండ్ మిస్సెస్ మహీ ఫిల్మ్ కోసం వారణాసిలో ప్రమోషన్ చేస్తున్న ధడక్ గర్ల్.. చాలా వెరైటీ శారీలో తళుక్కుమన్నది. గంగా నది తీరంలో పడవపై వెళ్తూ ఆమె తన చీరలో దాగిన డిజైన్ వర్క్‌ను ప్రజెంట్ చేసింది. బ్లూ కలర్ చీరపై చేయితో నేసిన డిజైన్ వర్క్ ఆకట్టుకంటోంది. 1983 వరల్డ్ కప్ గెలిచిన సందర్భానికి చెందిన క్షణాలను ఆ చీరపై అత్యంత కళాత్మకంగా డిజైన్ చేశారు. మిరుమిట్లు గోలిపే స్టేడియంలో ఓ బ్యాటర్ భారీ సిక్స్ కొట్టినట్లు ఆ చీర డిజైన్‌లో చూపించారు. క్రికెటర్లు పవర్‌ఫుల్ షాట్లు ఆడుతున్నట్లు కూడా డిజైన్‌లో క్రియేట్ చేశారు. షార్ట్ స్లీవ్ బ్లౌజ్ వేసుకున్న జాన్వీ.. బ్యాక్‌లెస్ టై నాట్‌తో సంప్రదాయబద్ధంగా కనిపించింది. క్రికెట్ స్టోరీ నేపథ్యం ఉన్న చిత్రంలో నటిస్తున్న జాన్వీ.. ఆ కాన్సెప్ట్‌తో డిజైన్ చేసిన చీరలో తన ఫ్యాషన్ ట్యాలెంట్‌ను ప్రదర్శించింది.



## అనుష్కతో సినిమా తీస్తా: నిర్మాత బషీద్

అనుష్క ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత ఎస్ కే బషీద్ తెలిపారు. 2007లో అల్లరి నరేష్, వేణు హీరోలుగా 'అల్లరే అల్లరి' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలుపెట్టిన ఎస్ కే బషీద్.. ఆ తర్వాత పలు చిత్రాలను నిర్మించారు. తన కొత్త సినిమా విశేషాలను తాజాగా హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన చెప్ప కొచ్చారు. అల్లరే అల్లరి సినిమాతో నిర్మాతగా చిత్ర పరిశ్రమకు వచ్చాను. వ్యాపారవేత్తగా, నిర్మాతగా కొనసాగుతున్నాను. దర్శకుడు సురేష్ కృష్ణ దర్శకత్వంలో విజయేందప్రసాద్ కథతో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపోజిషన్ జరుగుతోంది. ఆ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తానన్నారు.




# దేవర చిత్రంలో అవకాశం ఓ అదృష్టం

**పాత్ర గురించి వివరించిన జాన్వీ కపూర్**

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామా ఫిల్మ్ 'దేవర' చిత్రంతో బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తన తాజా చిత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో 'దేవర'లో పాత్ర గురించి మాట్లాడారు. 'ఇందులో 'తంగం' పాత్ర పోషిస్తున్నాను. అది ఎంతో వినోదాత్మకంగా ఉంటుంది. ఇప్పటి వరకు చేసిన షూటింగ్ చాలా సరదాగా జరిగింది. సెట్‌లోని వారంతా నాపై ఎంతో ప్రేమగా ఉంటారు. చిత్రయూనిట్ అంకితభావానికి ఆశ్చర్యపోయాను. ఇది విభిన్నమైన కథ. అందంగా, ప్రత్యేకంగా ఉంటుంది. 'దేవర'లో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇంత మంచి చిత్రంలో నటించే అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు' అని చెప్పారు. తాజాగా ఈ సినిమాలో తొలి పాటను విడుదల చేయగా దానికి మంచి ప్రేక్షకాదరణ లభించింది. త్వరలోనే రెండో పాట విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఓ సందర్భంలో దర్శకుడు ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఎన్టీఆర్, ఆయన అభిమానులకు 'దేవర' ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పడంతో దీనిపై అంచనాలు రెట్టింపయ్యాయి. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తోన్న ఈ చిత్రంలో శ్రీకాంత్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్ర మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.

# రొటీన్‌కు భిన్నంగా శ్రీవిష్ణు..స్వాగ్




రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ విజయాలను అందుకుంటున్నాడు టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు. ఈ హీరో ప్రస్తుతం స్వాగ్ అనే సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా అంటూ ఇప్పటికే గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఎగ్జైటింగ్ అప్‌డేట్‌లు త్వరలోనే ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుంది. జూలై మొదటి వారంలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com